## 354 వ అధ్యాయం

## ٣٥٤ - بَابُ تَحْرِيمِ إِحْدَادِ الْمَرْأَةِ عَلَى مَيِّتٍ فَوْقَ ثَلاَثَةِ أَيَّامٍ إلاَّ عَلَى زَوْجِهَا أَرْبَعَةَ أَشْهُرٍ وَعَشَرَةَ أَيَّامٍ

## మృతుని గురించి మూడు రోజులకు మించి సంతాపం ప్రకటించరాదు. అయితే స్త్రీ తన భర్త మరణం మీద సంతాపం ప్రకటించవలసిన గడువు నాలుగు నెలల పదిరోజులు

١٧٧٦ - عَنْ زَيْنَبَ بِنْتِ أَبي سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَتْ: دَخَلْتُ عَلَى أُمِّ حَبِيبَةَ رَضِيَ اللهِ عَنها زَوْجِ النَّبِيِّ ﷺ حِينَ تُوُفِّيَ أبُوها أبُو سُفْيَانَ بْنُ حَرْبٍ رَضِيَ اللهُ عَنْهُ، فدَعَتْ بِطِيبٍ فِيهِ صُفرَةُ خَلُوقٍ أَوْ غَيْرِه، فدَهَنَتْ مِنْهُ جَارِيَةً، ثُمَّ مَسَّتْ بِعَارِضَيْها. ثُمَّ قَالَتْ: وَاللهِ! مَا لي بِالطِّيبِ مِنْ حَاجَةٍ، غَيْرَ أَنِّي سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ عَلى المِنْبَرِ: «لَا يَحِلُّ لامْرَأَةٍ تُؤْمِنُ باللهِ وَالْيَوْمِ الآخِرِ أَنْ تُحِدَّ عَلى مَيِّتٍ فَوْقَ ثَلاثِ لَيَالٍ، إِلَّا عَلى زَوْجٍ أَرْبَعَةَ أَشْهُرٍ وَعَشْراً» قَالَتْ زَيْنَبُ: ثُمَّ دَخَلْتُ عَلى

1776. హజ్రత్ జైనబ్ బిన్తె అబూ సలమా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) సతీమణి హజ్రత్ ఉమ్మె హబీబా (రజి. అన్హా)గారి తండ్రి అబూ సుఫ్యాన్ (రజి) చనిపోయినప్పుడు నేనామె దగ్గరికి వెళ్ళాను. అప్పుడామె ఒక సుగంధ ద్రవ్యం తెప్పించారు. అందులో పసుపు రంగు ఖలూకో లేక మరేదో సువాసన కలిపి ఉంది. ఆమె అందులో నుంచి కొంత సువాసన తీసి ఒక బానిసరాలికి పూశారు. ఆ తర్వాత ఆ చేతిని తన చెంపలకు రాసుకుంటూ, "దైవం సాక్షి! నాకు సువాసన అవసరం లేదు. అసలు విషయం ఏమిటంటే దైవాన్ని, పర లోకాన్ని విశ్వసించే ఏ స్త్రీ కూడా తన భర్త మరణం పట్ల తప్ప మరెవరి మృతి పట్ల కూడా మూడు రోజులకు మించి శోకాన్ని పాటించటం ధర్మ సమ్మతం కాదనీ, భర్త చనిపోతే మాత్రం నాలుగు

زَيْنَبَ بنْتِ جَحْشٍ رَضِيَ اللهُ عَنْهَا حِينَ تُوُفِّيَ أَخُوهَا، فَدَعَتْ بِطِيبٍ فَمَسَّتْ مِنْهُ، ثُمَّ قَالَتْ: أَمَا وَاللهِ! مَا لِي بِالطِّيبِ مِنْ حَاجَةٍ، غَيْرَ أَنِّي سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ عَلَى المِنْبَرِ: «لا يَحِلُّ لامْرَأَةٍ تُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الآخِرِ أَنْ تُحِدَّ عَلَى مَيِّتٍ فَوْقَ ثَلاثٍ إلَّا عَلَى زَوْجٍ أَرْبَعَةَ أَشْهُرٍ وَعَشْراً». متفقٌ عليه.

నెలల పదిరోజులు (శోకం పాటిస్తూ) తప్పకుండా ఇద్దత్ (గడువు) పూర్తి చేయాలని దైవప్రవక్త (సల్లం) వేదిక మీద నించొని ఆదేశించారు. (అందుకే నేను సువాసన పూసుకున్నాను)" అని చెప్పారు.

ఆ తర్వాత నేను జైనబ్ బిన్తె జహష్ (రజి.అన్హా) సోదరుడు చనిపోయి నప్పుడు ఆమె ఇంటికి కూడా వెళ్ళాను. ఆమె కూడా అలాగే సుగంధద్రవ్యం తెప్పించి, కాస్త ఒంటికి పూసుకొని "దైవం సాక్షి! నాకు సువాసన పూసు కోవాల్సిన అవసరం లేదు సుమా! దైవప్రవక్త (సల్లం) వేదిక మీద నించొని, "దైవాన్ని, పరలోకాన్ని విశ్వసిస్తున్న ఏ స్త్రీ కూడా తన భర్త తప్ప ఇతరులు చనిపోతే మూడు రోజులకు మించి శోకం పాటించటం ధర్మసమ్మతం కాదని, భర్త చనిపోతే మాత్రం తప్ప కుండా నాలుగు నెలల పదిరోజులు ఇద్దత్ (గడువు) కాలం గడపవలసి ఉంటుంద"ని చెబుతుంటే విన్నాను అని చెప్పారు. (బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం -సహీహ్ ముస్లింలోని తలాఖ్ ప్రకరణం)*